RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
ఆదివారం , 19 - 4 -2026

## కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా మందా హనుమంతు నియామకం



కొత్తగూడెం, ఏప్రిల్ 18 :(తెలంగాణ వాణి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంకు చెందిన మందా హనుమంతు ను పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా నియమించారు. ఈ నియామకం పార్టీలో కొత్త ఉత్సాహాన్ని నింపిందని, పార్టీ బలోపేతానికి, జిల్లా అభివృద్ధికి ఆయన విశేష కృషి చేస్తారని కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భద్రాద్రి డీసీసీ ఉపాధ్యక్షులు మందా హనుమంతు మాట్లాడుతూ పార్టీకి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. తనను నమ్మి ఉపాధ్యక్ష పదవి ఇచ్చిన పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కు స్థానిక నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. కార్యకర్తలను కలుపుకొని పోతానని, పార్టీ నియమావళికి కట్టుబడి ఉంటానని ఆయన అన్నారు.

## ఐదున్నర ఎకరాల్లో మహాప్రస్థానం నిర్మాణానికి అఖిలపక్షం అంగీకారం



మధిర (తెలంగాణ వాణి)
ప్రస్తుతం హిందూ స్మశాన వాటికలో ఉన్న 108 సమాదులను తొలగించి మృతుల కుటుంబీకుల మనోభావాలు దెబ్బ తినకుండా ఆ సమాధులపై ఉన్న శిలాఫలకాలను ఒక వైపు వరుస క్రమంలో అమర్చేందుకు అన్ని రాజకీయ పార్టీలు ఆమోదం తెలుపుతూ అభివృద్ధికి సంపూర్ణ మద్దతు తెలిపాయి. ఈ సమావేశంలో మధిర అభివృద్ధి కమిటీ సభ్యులతో పాటు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్ వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు దుస్తుల పంపిణీ



(తెలంగాణ వాణి)
గంగారం మండలంలోని మర్రిగూడెం గ్రామ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా & శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క గారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మర్రిగూడెం ఉపసర్పంచ్ సువర్ణపాక దీపక్ చిన్నారులకు స్వయంగా దుస్తులు అందజేశారు. పిల్లల ఆరోగ్యం, శుభ్రత, సౌకర్యం కోసం ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని ఆయన తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలు గ్రామీణ ప్రాంతాల్లో పిల్లల పోషణ, విద్య, సంరక్షణకు ముఖ్య ఆధారంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ బట్టు సుశీల, పిల్లల తల్లులు, మహిళా సంఘాల అధ్యక్షులు మరియు గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చిన్నారులకు దుస్తులు అందినందుకు తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామంలో చిన్నారుల సంక్షేమం కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు గ్రామ ప్రతినిధులు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు.

## రోడ్డు నిబంధనలు పాటించండి : డిఎస్పీ ఆదినారాయణ

### - త్రీ టౌన్ పోలీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్న డిఎస్పీ






కొత్తగూడెం (తెలంగాణ వాణి)
కొత్తగూడెం త్రీ టౌన్ పోలీసులు శనివారం రైల్వే స్టేషన్ ప్రాంగణంలో వాహనదారులకు వినూత్నంగా అవగాహనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కొత్తగూడెం తిరిగి టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ పాల్గొన్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమాలలో భాగంగా రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి నిర్వహిస్తున్న అరైవ్ - అలైవ్ ప్రోగ్రాంలో వాహనదారులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేసి రోడ్డు భద్రత నియమాలను పాటించాలని త్రీ టౌన్ పోలీసులు వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిఎస్పి ఆదినారాయణ మాట్లాడుతూ ప్రతి ఏడాది ప్రకృతి వైపరీత్యాలలో మరణించే వారి కంటే రోడ్డు ప్రమాదాలలో మరణించే వారి సంఖ్య పెరుగుతుందని అన్నారు. రోడ్డు భద్రత నియమాలను పాటించడంలో ప్రతి ఒక్కరూ స్వీయ క్రమశిక్షణ కలిగి ఉండాలని కోరారు. హెల్మెట్, సీటు బెల్ట్ ధరించడం వలన ప్రాణాలను కోల్పోకుండా ప్రమాదాల నుండి బయటపడవచ్చని సూచించారు. ప్రజల భద్రత,శ్రేయస్సు కోసమే పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించి బాధ్యతగల పౌరులుగా మెలగాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. అనంతరం రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తామని ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రతాప్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ ప్రవీణ్ ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## పోషకాహారం చిన్నారుల ఆరోగ్యానికి పునాది: జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి






తెలంగాణ వాణి, ఉమ్మడి వరంగల్ బ్యూరో, (ఏప్రిల్ 18) :
పోషకాహారం చిన్నారుల ఆరోగ్యానికి పునాదియని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కాజీపేట మండలం మడికొండ రైతు వేదికలో పోషణ్ పక్వాడ వారోత్సవాలలో భాగంగా మండల స్థాయి పోషణ్ మేళా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి హాజరై పలు కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పూర్వ ప్రాథమిక విద్యార్థుల ఎగ్జిబిషన్, స్థానికంగా లభించే వనరులతో తయారు చేసే పోషకాహార పదార్థాల స్టాల్స్,చిరుధాన్యాలతో కూడిన ఆహార ప్రదర్శనలను కలెక్టర్ సందర్శించారు. పలు అంగన్వాడీ కేంద్రాలకు చెందిన చిన్నారులకు కలెక్టర్ సమక్షంలో అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. కొత్తగా చేరిన చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం కూడా చేపట్టారు. పూర్వ ప్రాథమిక విద్యార్థులకు కలెక్టర్ చేతుల మీదుగా దుస్తులు పంపిణీ చేశారు. విద్యార్థుల ప్రగతి రికార్డులను పరిశీలించి, వారి అభివృద్ధిపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు యోగా శిక్షణ ఇవ్వాలని సూచించారు. ప్రతి రోజు కరెక్యులంలో భాగంగా కనీసం 15 నిమిషాల పాటు యోగా చేయించాలని సూచించారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని వినియోగించడంతో పాటు ఇంటి వద్ద కూడా పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు. మహిళలు రక్తహీనత సమస్యకు గురికాకుండా ఉండేందుకు ప్రోటీన్లు, ఫైబర్, ఐరన్ సమృద్ధిగా ఉండే ఆహారం తీసుకోవాలని సూచించారు. గర్భిణీలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని పేర్కొన్నారు. అంగన్వాడీ సిబ్బంది ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించి స్థాని కులు ఈ సేవలను వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కడిపికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ భజన్ లాల్, కాజీపేట తహసీల్దార్ రాజు, ఎంఈఓ మనోజ్ కుమార్, ఆయుష్ విభాగం జిల్లా ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ భాను ప్రకాష్, అంగన్వాడీ సూపర్వైజర్లు సృజన,రజిత, కవిత, అంగన్వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తలు,గర్భిణీలు ,బాలింతలు, పూర్వ ప్రాథమిక విద్యార్థులు మరియు వారి తల్లులు పాల్గొన్నారు

## మహిళా బిల్లును వ్యతిరేకించిన పార్టీల చర్యలను ఖండించండి

### - కాంగ్రెస్, డీఎంకే కుట్రలపై బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం





కొత్తగూడెం (తెలంగాణ వాణి)
మహిళా బిల్లుకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న రాజకీయ పార్టీలకు వ్యతిరేకంగా పార్టీలకు అతీతంగా మహిళా సంఘాలు, అన్ని వర్గాల మహిళలు తీవ్రంగా ఖండించాలని జిల్లా బిజెపి మహిళా మోర్చా నాయకురాలు సముద్రాల గాయత్రి పిలుపునిచ్చారు. శనివారంభారతీయ జనతా పార్టీ జాతీయ, రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు కొత్తగూడెం జిల్లా బిజెపి అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ప్రముఖ న్యాయవాది, ఉమ్మడి ఖమ్మం జిల్లా బిజెపి పార్టీ మాజీ అధ్యక్షులు, రాష్ట్ర పార్టీ నాయకులు జీవీకే మనోహర్ ఆదేశానుసారం మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లోని అమరవీరుల స్థూపం వద్ద మహిళలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గాయత్రి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మహిళలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో గుర్తింపు ఇవ్వాలని సదుద్దేశంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రయత్నించడం తప్ప అని ప్రశ్నించారు. మహిళా బిల్లు ప్రవేశపెట్టి అమలులోకి తీసుకొస్తే కాంగ్రెస్ పార్టీ తన ఉనికిని కోల్పోతామని భయంతోనే బిల్లుకు వ్యతిరేకంగా వ్యవహరించిందని ఆరోపించారు. జాటోత్ వెంకట్, దురిశెట్టి కుమార్ సహకారంతో పట్టణంలోని బస్టాండ్ సెంటర్లో గల అమరవీరుల స్థూపం వద్ద మహిళా బిల్లుకు వ్యతిరేకంగా వ్యవహరించిన కాంగ్రెస్ పార్టీ వైఖరిని ఖండిస్తూ మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింగడన్నారు. అలాగే విపక్ష పార్టీల నాయకులు మహిళా ద్రోహులేనని దేశాభివృద్ధిలో మహిళలను భాగస్వాములను చేయాలన్న ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పానికి విపక్షాలు మరోసారి అడ్డుపడ్డాయని విమర్శించారు. లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లును వ్యతిరేకించడం ద్వారా తమ మహిళా వ్యతిరేక వైఖరిని ప్రతిపక్షాలు మరోసారి బహిర్గతం చేసుకున్నాయన్నారు. బయట మహిళా సాధికారత గురించి గొప్పలు చెప్పే ఈ పార్టీలు, పార్లమెంట్ సాక్షిగా మహిళా హక్కులను కాలరాయడం వారి వక్ర,నీచ హీన బుద్ధికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా సాధికారతకు కాంగ్రెస్ పార్టీ అడ్డంకిగా వ్యవహరిస్తోందని విమర్శించారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును కాంగ్రెస్ అడ్డుకున్న తీరు దేశమంతా చూసిందని పేర్కొన్నారు. ఏప్రిల్ 17 దేశ చరిత్రలో చీకటి రోజుగా మిగిలిపోతుందని పేర్కొన్నారు. వికసిత్ భారత్‌లో మహిళల భాగస్వామ్యం కీలకమని తెలిపారు. కేవలం మహిళలకు ఉచిత బస్ లాంటి పథకాలతోనే వారిని మభ్యపెడుతూ చట్టసభల్లోకి అడుగుపెట్టనీయకుండా మహిళలకి తీరని ద్రోహం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి రానున్న కాలంలో మహిళ లోకం గట్టి బుద్ధి చెప్తుందని ఈ సందర్భంగా హెచ్చరించారు. అభివృద్ధిలో మహిళలు భాగస్వామ్యం కావాలనీ, హక్కుల కోసం పోరాడాలని, మహిళా సాధికారతను సాధించుకోవాలని ఈ సందర్భంగా చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, మహిళా కార్యకర్తలు వాణి, లక్ష్మి, సుజాత, రుక్మిణి, రూప, సరోజ, పద్మ, మంజుల, సక్కుబాయ్, నాగమణి, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యానికి గురవుతున్న సింగరేణి సూపర్ బజార్లు

### నెల నుండి సరుకులు లేక ఇబ్బంది పడుతున్న సింగరేణి కార్మికులు
### చోద్యం చూస్తున్న సూపర్ బజార్ యాజమాన్యం
### సూపర్ బజార్ల సేవలు అందుబాటులోకి తీసుకురావాలి
### ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్ డిమాండ్





కొత్తగూడెం సింగరేణి (తెలంగాణ వాణి)
అధికారుల నిర్లక్ష్యంతో సింగరేణి సూపర్ బజార్లు ఆగమవుతున్నాయని, నెలరోజుల నుండి సూపర్ మార్కెట్లో నిత్యావసర సరుకులు లేక సింగరేణి కార్మికులు ఇబ్బందికీ గురవుతున్నారని సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. 1974 సంవత్సరానికి పూర్వం ఉన్న సింగరేణి కాలరీస్ సెంట్రల్ స్టోర్స్ లిమిటెడ్ ను నాటి సిఅండ్ ఎండీ బిఎన్ రామన్ సెంట్రల్ స్టోర్స్ లో సభ్యులుగా ఉన్న ఆయన సింగరేణి కార్మికులకు అన్ని వస్తువులు ఒకే చోట లభించాలన్న సదుద్దేశ్యంతో సూపర్ బజార్ గా మార్చి నిత్యావసర వస్తువులు, మందులు, దుస్తులు, స్కూటర్లు వైన్ షాపులను విదేశీ వస్తువులను కార్మికులకు అందించే విధంగా రూపాంతరం చేసారు. అన్ని ఏరియాలలో ఉన్న అలాంటి సూపర్ బజార్లు నేడు కనుమరుగై 26 కౌంటర్ల నుండి 9 కౌంటర్లకు కుదించ పడటంతో కార్మిక వర్గం ఆందోళన చెందుతున్నారు. అదేవిధంగా అన్ని ఏరియాలలో 18 ఎల్.పి. గ్యాస్ కౌంటర్లు నడుస్తున్నాయని, గత నెల రోజులుగా సూపర్ బజార్ కౌంటర్లలో సరుకులు లేక వెలవెల బోతున్నాయని కార్మిక వర్గం వ్యాఖ్యానిస్తున్నారు. కార్మికులకు రూ.10 వేల వరకు క్రెడిట్ సౌకర్యం ఇస్తున్నా కానీ సరుకులు లేక కార్మికులు కొనుగోలు చేయలేక పోతున్నారని కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెనుతిరిగి వెళ్లిపోతున్నారని తెలుస్తోంది. సూపర్ బజార్లకు కావలసిన సరుకులను, వస్తువులను హైదరాబాద్ లోని మెట్రో మాల్ నుండి కొనుగోళ్లు చేస్తున్నారు. వారికి నిర్ణీత సమయంలో డబ్బులు చెల్లించనందున వారు సరుకులను పంపడం నిలిపివేశారని ఏఐటియుసి కేంద్ర కమిటీ కార్యదర్శి వంగా వెంకట్ వ్యాఖ్యనిచ్చారు. మెట్రో మాల్ తో పాటు ఇతర కంపెనీలైన గోద్రెజ్, ఐటీసీ, హైదరాబాద్ లోని హోల్ సేల్ మార్కెట్ బేగం బజార్ ల కంటే కూడా అధిక మొత్తానికి సూపర్ బజార్లకు సరుకులను సప్లై చేస్తున్నారని, ఆ నిత్యావసర సరుకులు కూడా కొద్దీ కాలంలో కాలం చెల్లె వస్తువులను సప్లై చేస్తున్నారని వివరించారు. వాటిని ఈ మాలు వారు వెనక్కి కూడా తీసుకోరు. అధిక మార్జిన్ ఇచ్చే వారి వద్ద సరుకులు కొనకుండా మెట్రో వారి వద్ద సరుకులు కొనడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కాకుండా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సరుకులు లేవని ప్రశ్నిస్తే కొనడానికి డబ్బులు లేవని బహిరంగంగానే సమాధానం చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సూపర్ బజార్లను పర్యవేక్షించడానికి సింగరేణి కాలరీస్ కంపెనీ ఎండీ గా ఒక జనరల్ మేనేజర్ స్థాయి అధికారిని అదే విధంగా ఒక ఫైనాన్స్ మేనేజర్ ని, ముగ్గురు పర్సనల్ మేనేజర్ అధికారులని కేటాయించారు. వారికి లక్షలాది రూపాయల జీతాలు, సౌకర్యాలు కల్పించి నియమించి పెంచి పోషిస్తున్నప్పటికీ వారు సూపర్ బజార్ల మీద పర్యవేక్షణ జరపకుండా సూపర్ బజార్లను అభివృద్ధి చేయకుండా నిర్లక్షంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. గతంలో దీపావళి పండుగలకు సూపర్ బజార్ల ద్వారా దీపావళి బాణ సంచా కూడా కార్మికులకు విక్రయించేవారని, ఆనాడు లక్షల్లో లాభాలు వచ్చేవని తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా దీపావళి బాణ సంచాను పూర్తిగా నిలిపివేయడం ద్వారా కార్మికులు అసౌకర్యానికి గురవవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కస్టమర్లకు గ్యాస్ కంపెనీ ల నుండి ఓటీపీ వచ్చినా కానీ 10 రోజుల వరకు గ్యాస్ సిలిండర్లను డెలివరీ చేయడం లేదన్నారు. ఈ విషయంలో మణుగూరు, రుద్రంపూర్ లో కూడా ఎల్.పి. గ్యాస్ గోడౌన్ ల వద్ద కార్మికులు ఆందోళన చేయడం జరిగింది. గ్యాస్ డెలివరీ సిబ్బంది ఆగడాలకు హద్దే లేదు, వారి మీద అధికారుల నియంత్రణ లేదు. ఈ సూపర్ బజార్లకు ఎన్నికలు జరిగి 10 సంవత్సరాలు దాటింది. 4 సంవత్సరాల క్రితం జిల్లా కో-ఆపరేటివ్ అధికారి ఎన్నికల నోటిఫికేషన్ జారీచేసిన కూడా నేటికీ ఎన్నికల ప్రక్రియకు అధికారులు పూనుకోవడం లేదు. ఈ మధ్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ సూపర్ బజారుకు ఎన్నికలు నిర్వహించాలనే విషయంలో సూపర్ బజార్ అధికారులను పిలిచి మందలించినట్లుగా సమాచారం, సూపర్ బజార్ కు సంబందించిన కొన్ని ఆస్తులు (స్థలాలు) అన్యాక్రాంతం అవుతున్న కానీ అటు సింగరేణి అధికారులు, ఇటు సూపర్ బజార్ అధికారులు పట్టించుకోవడం లేదు. కొన్నిటి మీద చాలా కాలంగా హైకోర్ట్ లో కేసులు నడుస్తున్నాయి. వాటి పురోగతి ఏంటో ఎవరికీ తెలియవు. అసలు సింగరేణి వ్యాప్తంగా ఉన్న సూపర్ బజార్లలో ఏరోజు ఎంత అమ్మకం జరిగిందో, ఎంత సరుకు స్టాక్ ఉందొ చెప్పే స్థితిలో లేరు. కంప్యూటర్ నెట్ వర్కింగ్ ద్వారా తెలుసుకునే అవకాశం ఉన్న కానీ ఆపని చేయరు. కౌంటర్లలో అమ్మిన సొమ్మును సిబ్బంది వాడుకున్న సంఘటనలు కోకొల్లలన్నారు. ఈ మధ్యనే మణుగూరులో డిజిటల్ పేమెంట్ ను (ఫోన్ పే) తన స్వంత ఖాతాలోకి ఒక సేల్స్ మ్యాన్ చేయించుకున్నాడు. ఈ ఒక్క విషయం చాలు సూపర్ బజార్ మీద అధికారులు ఎంత శ్రద్ధ చూపిస్తున్నారో అర్థం అవుతుంది. కార్మికులు తమ రక్తాన్ని చెమటగా మార్చి సంపాదించిన డబ్బుతో పెట్టుబడి పెట్టి నడుపుతున్న ఈ సూపర్ బజార్లను అధికారులు నిర్లక్ష్యం చేస్తూ తమ పదవి కాలాన్ని పూర్తి చేసుకొని వీటిని కనుమరుగయ్యేలా చేయడం అతి దారుణవిషయమని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్ మరియు మాజీ వైస్ ప్రెసిడెంట్, ఒక ప్రకటనలో సింగరేణి సూపర్ బజార్ అధికారుల పనితీరును ప్రశ్నించారు. ఇకనైనా సింగరేణి యాజమాన్యం సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీకి ఇస్తున్న బడ్జెట్ సపోర్ట్ తరహాలో సింగరేణి సూపర్ బజార్ల కు కూడా ఇచ్చి సూపర్ బజార్ల అభివృద్ధికి పాటుపడీ కార్మికుల అవసరాలను తీర్చాలని, అదేవిదంగా సూపర్ బజార్లను నిర్లక్ష్యం చేస్తూ సరైన పాలన చేయని అధికారుల మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

